క్లుప్తంగా

జూన్ 2న యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలు



తొర్రూరు: హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తితో యువతలో మేధోశక్తిని పెంపొందించడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూన్ 2న రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలను విజయవంతం చేయాలని మాజీ టీపీసీసీ సభ్యులు ముత్తినేని సోమేశ్వర్‌రావు తెలిపారు. రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలో సమావేశం నిర్వహించారు. సోమేశ్వర్‌రావు మాట్లాడుతూ.. క్విజ్ పోటీల్లో పాల్గొనేవారు 76618 99899 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. జూన్ 2వ తేదీన పరీక్ష నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కందాడి అచ్చిరెడ్డి, కోటగిరి సుదర్శన్, నలమాస సమ్మయ్య, ధీకొండ శ్రీనివాస్, తాళ్లపెల్లి బిక్షం గౌడ్, బచ్చలి లక్ష్మణ్ పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



గార్ల: జిల్లాలోని జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి, ఇళ్లు నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం 23 ఎకరాలు కేటాయించిందని, అదే మాదిరిగా మహబూబాబాద్ జిల్లాలో సైతం ఇళ్లస్థలాల కోసం ప్రభుత్వ భూమిని కేటాయించాలని ఆయన కోరారు. సమావేశంలో నాయకులు శంషాద్‌బేగం, ఎంపీటీసీలు వెంకట్‌లాల్, సుజాత రామారావు, నర్సయ్య, నానిగౌడ్, సుందర్, భావ్‌సింగ్, భీముడు, హరి, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటికి కటకట



గార్ల: మండలంలోని పెద్దకిష్టాపురం పంచాయతీ అంజనాపురం గ్రామంలో నాలుగు రోజులుగా ఏర్పడిన తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం గ్రామస్తులు బిందెలతో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా గూగులోత్ సాయికుమార్ మాట్లాడుతూ.. గ్రామంలో 4రోజుల నుంచి తాగునీటి ఎద్దడిని తీర్చాలంటూ పలుమార్లు సంబంధిత మిషన్ భగీరథ అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి కోసం వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి నీళ్లు తెచ్చుకుంటూ గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు తాగు నీటి సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు.

ఉద్యమాలతోనే అమరులకు నివాళి

బయ్యారం: పీడిత ప్రజల హక్కుల సాధన కోసం ఉద్యమాలు నిర్వహించటం ద్వారా అమరులకు నివాళి అర్పించవచ్చని న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు గోవర్ధన్ అన్నారు. మండలంలోని వినోభానగర్‌లో మంగళవారం నిర్వహించిన విప్లవోద్యమ నాయకులు సత్యనారాయణసింగ్ శత జయంతి సభను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఐలయ్య, నాయకులు మురళీకృష్ణ, సత్యనారాయణ, మదార్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణపై జేపీఎస్‌ల హర్షం

● సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



మహబూబాబాద్ రూరల్: సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న జేపీఎస్‌లు



మరిపెడ: పాలాభిషేకం చేస్తున్న ఎంపీపీ అరుణ, జేపీఎస్‌లు



నెల్లికుదురు: పాలాభిషేకం చేస్తున్న జేపీఎస్‌లు



కురవి: పాలాభిషేకం చేస్తున్న జేపీఎస్‌లు



కేసముద్రంలో..



పెద్దవంగరలో..



గూడూరులో..

మహబూబాబాద్ రూరల్: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ ప్రక్రియను ప్రారంభిస్తూ సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం హర్షణీయమని సంఘం జిల్లా అధ్యక్షుడు చుక్కల ప్రవీణ్ అన్నారు. మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్తు సీఈఓ రమాదేవి, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ హరిప్రసాద్, సూపరింటెండెంట్ సత్యప్రకాష్, శారద, శహనా, జేపీఎస్ సంఘం మండల అధ్యక్షుడు బానోత్ సుందర్‌నాయక్, శ్రీనివాస్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కురవి: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తామని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడాన్ని హర్షిస్తూ పాలాభిషేకం నిర్వహించారు.

గూడూరు: కేసీఆర్‌కు కార్యదర్శులందరం రుణపడి ఉంటామని సంఘం మండల నాయకులు శ్రీకాంత్, రమేష్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రేణుక, రాజు, మంజుల, కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, జేపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్రు పరమేశ్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జేపీఎస్‌లు మురళి, వీరన్న, రవి, మణి, నరేష్ పాల్గొన్నారు.

మరిపెడ: మండల పరిషత్ కార్యాలయంలో జేపీఎస్‌ల ఆధ్వర్యంలో ఎంపీపీ గుగులోతు అరుణ సీఎం కేసీఆర్, మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, హరీశ్‌రావు, కేటీఆర్, డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ చిత్రపటాలను మంగళవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డీపీఓ కేలోతు ధన్‌సింగ్, ఎంపీఓ పూర్ణచందర్‌రెడ్డి, జేపీఎస్‌లు లెనిన్, రామోజీ, రామకృష్ణ, జక్కుల నరేష్, ఉమేష్, అశోక్, వెంకన్న, సోమేశ్వరి, సుమ పాల్గొన్నారు.

నెల్లికుదురు: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవితో కలిసి జేపీఎస్‌లు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జేపీఎస్‌లు గణేష్, శరత్, సంపత్, ఉమేష్, రాజమణి పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వోలం చంద్రమోహన్, నీలం దుర్గేష్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నజీర్‌అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, కార్యదర్శులు శ్రీకాంత్, ప్రవీణ్, శిరీష, అనిత, నరేష్, వినయ్, అనిల్ పాల్గొన్నారు.

కురవి: సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడాన్ని హర్షిస్తూ జేపీఎస్‌లు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

తొర్రూరు: డివిజన్ కేంద్రంలో సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఎంపీపీ చిన్న అంజయ్య, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ ఎంపీడీఓ కుమార్, డీఎల్‌పీఓ షర్ఫుద్దీన్, ఎంపీఓ గౌస్, కార్యదర్శులు పాల్గొన్నారు.

'దళారుల చేతిలో మోసపోవద్దు'

మహబూబాబాద్: ప్రజలు దళారుల చేతిలో మోసపోవద్దని ఎవ్వరికి కూడా డబ్బులు ఇవ్వకూడదని, ప్రజలు స్వయంగా కార్యాలయానికి వచ్చి సెల్ఫ్ అసైన్‌మెంట్ పద్ధతిలో ఇంటి నంబర్ పొందవచ్చని కమిషనర్ టి.ప్రసన్నరాణి తెలిపారు. ప్రభుత్వ స్థలాలలో 2020 కంటే ముందుగా నిర్మాణాలు చేపట్టి నివాసం ఉంటు వారికి రిజిస్ట్రేషన్ పత్రాలు లేని వారికి కేవలం ఆస్తి పన్ను వసూలు నిమిత్తం హోల్డర్ నేమ్ కేటాయించడం జరుగుతుందన్నారు. గత అనేక సంవత్సరాలుగా నిర్మాణాలు చేపట్టి రిజిస్ట్రేషన్ పత్రాలు లేని వారికి హోల్డర్ ఇంటి నెంబర్ ఇప్పిస్తామని ప్రచారం చేస్తూ కొంత మంది వ్యక్తులు డబ్బులు వసూళ్లు చేస్తున్నట్లు కార్యాలయం దృష్టికి వచ్చిందన్నారు.

సీట్ల భర్తీకి కౌన్సెలింగ్

కురవి: 2023–24 విద్యా సంవత్సరానికి ఈఎంఆర్‌ఎస్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఎస్టీ బాలికలకు ఈనెల 29వ తేదీన కురవి ఈఎంఆర్‌ఎస్‌లో కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందని సీరోలు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.చైతన్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023 ఏప్రిల్‌లో ఉత్తీర్ణత సాధించిన బాలికలకు 29వ తేదీన ఉదయం 10గంటలకు కౌన్సెలింగ్ ఉంటుందని, బాలికలు పాస్ మెమో, కులధృవీకరణ పత్రంతో హాజరుకావాలని, కౌన్సెలింగ్ ఎస్సెస్సీ జీపీఏ ఆధారంగా సీట్లు కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు. బాలికలకు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మండలాన్ని అభివృద్ధి చేశా..

● ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్



పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

దంతాలపల్లి: మండలాన్ని అభివృద్ధి చేసింది నేనే, ఇంకా అభివృద్ధి చేయాబోయేది నేనే అని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మండలంలోని గున్నెపల్లి, కుమ్మరికుంట్ల, రేపోని, లక్ష్మీపురం గ్రామాల్లో మంగళవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గున్నెపల్లి గ్రామం నుంచి పడమటిగూడెం వరకు కుమ్మరికుంట్ల గ్రామం కలుపుకొని రూ.9.60కోట్లతో నిర్మించే రోడ్లు, భవనాల శాఖ నిధుల నుంచి మంజూరైనా రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. మండల ప్రజాపరిషత్ పాఠశాల సమగ్రాభివృద్ధికి రూ.17.20లక్షల వ్యయంతో పూర్తి చేసిన పనులను ప్రారంభించారు. కుమ్మరికుంట్ల గ్రామంలో రూ.35లక్షల కల్వర్టు, పీడబ్ల్యూ రోడ్డు నుంచి చెరువు కట్ట వరకు కోటి రూపాయలతో నిర్మించిన సీసీరోడ్డు ప్రారంభించారు. రూ.20లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఆరోగ్య ఉపకేంద్రం పనులకు శంకుస్థాపన చేసి మిషన్‌భగీరథ నీళ్లట్యాంక్ ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ ఉమా, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వేణు, సహకార సంఘం చైర్మన్ రాము, మండల రైతుసమితి కోఆర్డినేటర్ మల్లారెడ్డి, తొర్రూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిశోర్, మండల వైస్ ఎంపీపీ పద్మ, తదితరులు పాల్గొన్నారు. మండలంలో కుమ్మరికుంట్ల గ్రామంలో మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 15 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. సర్పంచ్ అల్లం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

నెహ్రూసెంటర్: ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) రాష్ట్ర 2వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా నాయకులు బట్టు చైతన్య పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని బట్టు అంజయ్య నగర్‌లో మహాసభల వాల్‌పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ప్రతి ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైందన్నారు. జూన్ 5, 6 తేదీలలో ఖమ్మం జిల్లాలో రాష్ట్ర మహాసభలకు నిరుద్యోగులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కట్ల నాగరాజు, మాలోత్ శ్రీను, సోమయ్య, వెంకన్న, ఉపేందర్ పాల్గొన్నారు.

కులవృత్తిదారులను ఆదుకోవడంలో విఫలం



మాట్లాడుతున్న జంపాల వెంకన్న

గార్ల: 9ఏళ్లుగా అధికారం చేపట్టిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులు, వివిధ కులవృత్తిదారులను ఆదుకోవడంలో వైఫల్యం చెందిందని సంఘం నాయీ బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు జంపాల వెంకన్న ఆరోపించారు. మండలంలోని మర్రిగూడెం దేవాలయం ప్రాగణంలో జరిగిన సంఘం గార్ల మండల నాల్గవ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా జంపాల సతీష్, ఉపాధ్యక్షుడిగా ఎల్లంకి వీరబాబు, ప్రధాన కార్యదర్శిగా మేడేపల్లి సైదులు, సహాయ కార్యదర్శిగా ఎల్లంకి సాయికుమార్, కోశాధికారిగా మంగళగిరి మాధవరావులతో పాటు మరో 16మందిని కార్యవర్గ సభ్యులుగా మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్



కురవి: విత్తన డీలర్లతో మాట్లాడుతున్న సీఐ వెంకటరత్నం



కేసముద్రం: ఫర్టిలైజర్ షాపులో తనిఖీ చేస్తున్న పోలీసులు



బయ్యారం: మాట్లాడుతున్న ఎస్సై రమాదేవి

కురవి/డోర్నకల్: నకిలీ విత్తనాలు అమ్మకాలు చేస్తే పీడీ యాక్టు నమోదు చేస్తామని సీఐ వెంకటరత్నం హెచ్చరించారు. మంగళవారం అమ్మపాలెం రైతువేదికలో విత్తన దుకాణాలు, డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలు అమ్మకం చేసే వారిపై కఠిన చర్య తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గుర్తింపు పొందిన విత్తనాలనే అమ్మాలని సూచించారు. కార్యక్రమంలో ఏఓ మురళీమోహన్, ఎస్సై రవికుమార్, ఏఈఓలు ఎర్ర కర్ణ, రవికుమార్, అవినాష్ పాల్గొన్నారు.

దంతాలపల్లి: నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని తొర్రూరు సీఐ సత్యనారాయణ అన్నారు. మండలంకేంద్రంలో విత్తన షాపులను తనిఖీ చేశారు. అనంతరం విత్తన డీలర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: నాణ్యమైన విత్తనాలతోనే పంట అధిక దిగుబడి సాధించవచ్చనని యూనిజెన్ సీడ్స్ సంస్థ ప్రతినిధి వి.వి.రాజశేఖర్ అన్నారు. మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో యూనిజెన్-3609, సర్దార్-407 సీడ్స్ వారి ఆధ్వర్యంలో రైతులకు మిరప విత్తన నాణ్యతా ప్రమాణాలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వెంకట్ పవార్, నరేష్, సెల్స్ ఆఫీసర్స్ భూక్య రవి, అనిల్, రైతులు, డీలర్స్ పాల్గొన్నారు.

బయ్యారం: రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని ఎస్సై రమాదేవి, ఏఓ రాంజీ అన్నారు. మండలంలోని విత్తనాలషాపుల డీలర్లతో బయ్యారంలోని రైతువేదిక ఆవరణంలో మంగళవారం నిర్వహించిన సమావేశంను ఉద్దేశించి వారు మాట్లాడారు. డీలర్లందరూ విత్తనాలకు సంబంధించిన అన్ని రకాల ధృవీకరణపత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే సంబంధిత వ్యక్తులపై పీడీ యాక్టులు నమోదు చేస్తామని తెలిపారు.

కేసముద్రం: మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులను మంగళవారం మహబూబాబాద్ రూరల్ సీఐ రమేష్, ఎస్సై తిరుపతి, ఏఓ వెంకన్న కలిసి తనిఖీ చేశారు. ఈమేరకు దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. ప్రతి రైతుకు విధిగా బిల్లు ఇవ్వాలని డీలర్లను ఆదేశించారు.

సంక్షిప్త సమాచారం

29న రీ టెండర్

మహబూబాబాద్: జిల్లా కేంద్రంలోని గాంధీపార్క్ ఆవరణలో గల షాపు నంబర్ 1కి ఈనెల 29వ తేదీన సాయంత్రం టెండర్ నిర్వహించనున్నట్లు కమిషనర్ టి.ప్రసన్నరాణి తెలిపారు. ఆసక్తిగల వారు రూ.50వేల డిపాజిట్ టెండర్ షెడ్యూల్‌కు రూ.300 సేల్ టాక్స్ రూ.50 చెల్లించి పాల్గొనాలన్నారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో సాయంత్రం మూడు గంటలలోపు టెండర్ షెడ్యూల్ పొందాలన్నారు.

చర్య తీసుకోవాలి

కేసముద్రం: కార్పొరేట్ స్కూల్స్ పేరుతో తప్పుడు ప్రచారం చేస్తున్న కొన్ని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎంఈఓ శ్రీదేవికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సూర్యసారధి, సందీప్ పాల్గొన్నారు.

పరామర్శ

మహబూబాబాద్ రూరల్: మండలంలోని లక్ష్మీపురం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ తురక సుజాత సోమవారం రాత్రి ఇంటి వద్ద పాముకాటుకు గురైంది. వెంటనే ఆమెను స్థానికులు చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఆదివాసి వైస్ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్యనాయక్ మంగళవారం ఆస్పత్రిలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ముల్లంగి ప్రతాప్ రెడ్డి, మేకల వీరన్న యాదవ్ ఉన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన పూజలు

మరిపెడ రూరల్: మరిపెడ మండలం చింతలగడ్డ తండా గ్రామ పంచాయతీ పరిధిలో బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ గుగులోతు పాక పాల్గొన్నారు.

సమరశీల పోరాటాలు చేయాలి

కురవి: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆకులరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఎం మండల కమిటీ సమావేశం ఎస్‌కె.మల్సూర్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు కావాల్సిన డబుల్ బెడ్రూం ఇళ్లు, అర్హులైన పేదలకు పింఛన్లు, దళిత, గిరిజన బంధు, పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి మలేడి కోటయ్య, నాయకులు సుధాకర్, సయ్యద్ ఖాజా, వెంకన్న, జక్కుల మల్లయ్య, పోతుగంటి మల్లయ్య, కట్ల కృష్ణయ్య పాల్గొన్నారు.

కాలనీ సమస్యలు పరిష్కరించాలి

కేసముద్రం: తమ సమస్యలను పరిష్కరించాలంటూ మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామపంచాయితీ ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో అంబేడ్కర్ కాలనీవాసులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం నాయకుడు గొడిశాల వెంకన్న మాట్లాడుతూ.. అంబేడ్కర్ కాలనీలో గుడిశెలు వేసుకున్న నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లను మంజూరు చేయాలని, తాగునీరు సౌకర్యం కల్పించాలని, సైడ్ కాల్వలు, సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకురాలు నాగమ్మ, వెంకటమ్మ, బేతమళ్ల నాగమ్మ, మురళి, కవిత, పద్మ, కేతమ్మ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్

నర్సంపేట : కార్యకర్తలకు బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న మోతె శ్రీలత ప్రమాదవశాత్తు మృతి చెందగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం మంజూరైన రూ.2లక్షల చెక్కును ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో కార్యకర్తల కుటుంబాల్లో ఏదైనా జరగరానిది జరిగితే వారి కుటుంబ సంక్షేమంపై ప్రభావం పడొద్దని, పార్టీలో సాధారణ సభ్యత్వం, క్రియాశీల సభ్యత్వం తీసుకున్న సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు మృతి చెందిన ఆ కుటుంబానికి ఆర్థిక భరోసాను కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, సర్పంచ్ పాల్గొన్నారు.

ధాన్యాన్ని తరలించుకోండి

ఖానాపురం : రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి ఇతర వాహనాల్లో మిల్లులకు తరలించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బోగ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కలెక్టర్ సూచనల ప్రకారం.. రైతులకు రవాణా సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఇతర వాహనాల్లో తరలిస్తే రవాణా చార్జీలను అందించనున్నట్లు తెలిపారు. రవాణా చార్జీలను ఆయా కేంద్రాల నిర్వాహకుల ద్వారా చెల్లిస్తారని అన్నారు.

క్రైం కార్నర్..

రైలు ఢీకొని వృద్ధుడి మృతి



కేసముద్రం: ప్రమాదవశాత్తు రైలు ఢీకొని ఓ వృద్ధుడు మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో మంగళవారం జరిగింది. రైల్వేపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇనుగుర్తి మండలంలోని పెద్దతండాకు చెందిన బానోతు బాలు(79) అనే వృద్ధుడు స్థానిక రైల్వేస్టేషన్‌లోని 421/20–26 కిలోమీటర్ వద్ద (డౌన్‌లైన్‌లో) ట్రాక్ దాటుతుండగా, అటుగా వస్తున్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్ అతన్ని ఢీకొట్టింది. దీంతో ఎడమ చేయి తెగి, శరీర భాగాలు రాపిడికి గురయ్యాయి. దీంతో క్షతగాత్రున్ని 108లో మానుకోట జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలో పరిస్థితి విషమించి మృతి చెందాడు. శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు రైల్వేపోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

చిన్నగూడూరు: ట్రాక్టర్ స్కూటీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని చర్చి శివారులో ప్రధాన రహదారిపై బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గంగ జాతర పండుగ సందర్భంగా తన స్వగ్రామానికి వచ్చిన కొమ్ము మల్లయ్య స్కూటీపై తిరుగు ప్రయాణంలో ఉగ్గంపల్లి వైపు వెళ్తున్న క్రమంలో ఉగ్గంపల్లి నుంచి మండల కేంద్రానికి వస్తున్న ట్రాక్టర్ చర్చి సమీపంలో ఢీకొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన అక్కడి స్థానికులు హుటాహుటిన మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్సై గంగ్ర సంతోష్ సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి



మరిపెడ రూరల్: విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని బుర్హాన్‌పురం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. బుర్హాన్‌పురం గ్రామానికి చెందిన రైతు పెద్దబోయిన ఎల్లయ్యకు చెందిన తన గేదెలను గడ్డి మేపడానికి గ్రామ శివారులోకి తీసుకెళ్లాడు. ఇటీవల వీచిన ఈదురు గాలులకు 11కేవీ విద్యుత్ లైన్ తీగ తెగి పడి ఉంది. విద్యుత్ తాగిన వెంటనే అందులో ఒక గేదె అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన పాడి గేదె విలువ సుమారు రూ.65వేలు ఉంటుందని రైతు ఎల్లయ్య వాపోయాడు.

3క్వింటాళ్ల పత్తి దగ్ధం



కేసముద్రం: ప్రమాదవశాత్తు షార్ట్‌సర్క్యూట్‌తో ఇంట్లో దాచిన 3క్వింటాళ్ల పత్తి దగ్ధమైన సంఘటన మండలంలోని తావుర్యాతండాలో మంగళవారం చోటుచేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన భుక్యా శ్రీనివాస్ అనే రైతు ఇంట్లో ఉన్న పత్తి నిల్వ చేశాడు. షార్ట్‌సర్క్యూట్‌తో నిప్పురవ్వలు పడడంతో పత్తికి మంటలు అంటుకున్నాయి. స్థానికులు నీళ్లు చల్లి మంటలను ఆర్పేశారు. అప్పటికే 3క్వింటాళ్ల పత్తి దగ్ధమైనట్లు బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

వీఓఏలను ప్రభుత్వం చర్చలకు పిలవాలి



నెహ్రూసెంటర్: వీఓఏల సమస్యలను పరిష్కరించేందుకు వీఓఏలను ప్రభుత్వం తక్షణమే చర్చలకు పిలవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న, సంఘం మండల అధ్యక్షురాలు కృష్ణవేణి అన్నారు. జిల్లా కేంద్రంలో వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 37వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో వెలిశాల సుధాకర్, పురుషోత్తం, లలిత, రోజ, వసంత, శ్రీను, హనుమంతు, మంజుల, శ్రీలత పాల్గొన్నారు.